ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
1-12-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి: 01
సంచిక: 89

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news




# కొండగట్టులో భారీ అగ్నిప్రమాదం..

## కోట్లలో ఆస్తి నష్టం

- కొండగట్టు వద్ద గత రాత్రి భారీ అగ్నిప్రమాదం
- 32 బొమ్మల దుకాణాలు పూర్తిగా దగ్ధం
- సమ్మక్క జాతర కోసం నిల్వ ఉంచిన సరుకు బూడిద
- కోట్లాది రూపాయల ఆస్తినష్టం జరిగిందని అంచనా
- విద్యుత్ షార్ట్ సర్క్యూటే కారణమని ప్రాథమిక నిర్ధారణ

జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టులో శనివారం రాత్రి ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ఈ దుర్ఘటనలో దాదాపు 32 బొమ్మల దుకాణాలు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. వ్యాపారులకు కోట్లాది రూపాయల నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు.

2లో

## రాహుల్ గాంధీకి కేటీఆర్ ఓపెన్ లేఖ

# ప్రజల సంపదను కాంగ్రెస్ ఏటీఎంగా మార్చింది

- హిల్ట్‌పి పేరిట కాంగ్రెస్ 5 లక్షల కోట్ల భూ దందా చేస్తున్నదని ఆరోపణ
- రాహుల్ గాంధీ స్పందించకపోతే ఈ వ్యవహారంలో ఆయనకూ ప్రమేయం ఉన్నట్టే
- బహిరంగ లేఖలో కేటీఆర్ తీవ్ర విమర్శలు



హైదరాబాద్: తెలంగాణకు చెందిన రూ.5 లక్షల కోట్ల విలువైన పబ్లిక్ ప్రాపర్టీని కాంగ్రెస్ పార్టీకి ఆదాయ వనరుగా మార్చేందుకు చేసిన ప్రయత్నాన్ని బీఆర్ఎస్ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోదని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రజల భవిష్యత్తును కాంగ్రెస్ పార్టీకోసం పణంగా పెట్టడం అంగీకారయోగ్యం కాదని, దీని వ్యతిరేకంగా బీఆర్ఎస్ తరఫున పోరాటం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ విషయమై కేటీఆర్ ఆదివారం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి బహిరంగ లేఖ రాశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ (హిల్ట్‌పి) భారతదేశంలోనే అత్యంత పెద్ద భూకేసులలో ఒకటిగా నిలుస్తుందని కేటీఆర్ అన్నారు. తెలంగాణలో జరుగుతున్న అక్రమాలన్నీ కాంగ్రెస్ నాయకత్వం చూసినా చూడనట్టుగా ఉందా? లేదంటే అసలు తెలియదా?" అని కేటీఆర్ లేఖలో ప్రశ్నించారు. ఈ విధానం వల్ల అత్యంత విలువైన ప్రభుత్వ భూములు ప్రైవేట్ కంపెనీలకు అతి తక్కువ ధరకు పూర్తిగా సొంతం కావడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఫలితంగా రాష్ట్రానికి కనీసం రూ.5 లక్షల కోట్ల నష్టం తప్పదని ఆయన వివరించారు. గత ప్రభుత్వాలు హైదరాబాద్‌లోని కీలక ప్రాంతాల్లో

(మిగతా 2వ పేజీలో)



# ట్రిపుల్ ఆర్‌కు కేంద్రం ఆమోదం

## సంక్షోభాలకు తావు లేకుండా 'క్యూర్'

- ఓఆర్ఆర్ లోపలి ప్రాంతాన్ని నెట్-జీరో సిటీకుగా మలిచే మహా ప్రణాళిక
- హైదరాబాద్ భవిష్యత్‌కు క్యూర్-ప్యూర్-రేర్ మోడల్‌తో కొత్త దిశ
- విజన్ డాక్యుమెంట్-2047లో పట్టణాభివృద్ధికి వ్యూహాత్మక దిశానిర్దేశం
- రెండో మణిహారంగా ఆర్ఆర్ఆర్‌కు కేంద్రం సూత్రప్రాయ ఆమోదం
- గ్రీన్‌ఫీల్డ్ హైవేలు, బుల్లెట్ ట్రెయిన్ ప్రాజెక్టులకు వేగం: సీఎం రేవంత్



# నేటి నుంచే శీతాకాల పార్లమెంట్ సమావేశాలు

- డిసెంబర్ 19 వరకు కొనసాగనున్న పార్లమెంట్
- 'ఎస్ఐఆర్'పై కేంద్రాన్ని నిలదీయనున్న విపక్షాలు
- ప్రధాన అంశాలను చర్చకు తెచ్చే వ్యూహం

న్యూఢిల్లీ: శీతాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 19 వరకు మొత్తం 15 రోజులపాటు ఈ స మావేశాలు కొనసాగనున్నాయి. సోమవారం ఉదయం 11 గంటలకు లోక్‌సభ, రాజ్యసభలు ప్రారంభమవుతాయి. ముందుగా మరణించిన ఎంపీలకు సంతాపం తెలుపుతారు. ఆ తరువాతే అధికారిక కార్యక్ర మాలు మొదలవుతాయి. దేశంలోని పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా

(మిగతా 2వ పేజీలో)

# మరో 37 మంది మావోయిస్టుల లొంగుబాటు

మావోయిస్టు సంస్థకు మరో భారీ షాక్



2లో

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

# 11మంది దుర్మరణం

- శివగంగ జిల్లా తిరుపత్తూర్ సమీపంలో ఘటన
- కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో పెరగనున్న మృతుల సంఖ్య
- వారం రోజుల వ్యవధిలోనే ఇది రెండో పెద్ద బస్సు ప్రమాదం


# సోనియా-రాహుల్‌పై మరో ఎఫ్ఐఆర్

# తొలి విడతకు వెల్లువెత్తిన నామినేషన్లు

తొలి విడత పంచాయతీ ఎన్నికలకు 25 వేలకు పైగా నామినేషన్లు దాఖలు

- 4,236 గ్రామ పంచాయతీలకు కొనసాగుతున్న ఎన్నికల ప్రక్రియ
- డిసెంబర్ 11న తొలి దశ పోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు
- మొత్తం మూడు విడతల్లో 12,728 పంచాయతీలకు ఎన్నికలు
- కేంద్ర నిధుల కోసమే ముందుగా గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ

2లో



తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల తొలి విడతకు నామినేషన్ల పర్వం ముగిసింది.

# భారత క్రీడారంగానికి ఇది 'సూపర్ హిట్' నెల: 'మన్‌కీబాత్'లో ప్రధాని మోదీ ప్రశంసల వర్షం

- మహిళల క్రికెట్, కబడ్డీ ప్రపంచకప్‌ల విజయాలపై ప్రత్యేక అభినందనలు
- అంధుల మహిళా క్రికెట్ జట్టు విజయం చరిత్రలో నిలిచిపోతుందన్న ప్రధాని
- డెఫ్లింపిక్స్, వరల్డ్ బాక్సింగ్‌లోనూ పతకాల పంట పండించిన క్రీడాకారులు
- విజేతల ధైర్యం, పట్టుదల దేశానికే స్ఫూర్తిదాయకమని వ్యాఖ్య

# నేటి నుంచే శీతాకాల పార్లమెంట్ సమావేశాలు

ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను ప్రతిపక్షాలు కడా వ్యతిరేకిస్తున్నాయి. ఈ అంశంపై పార్లమెంటులో చర్చ జరపాలని విపక్షాలు పట్టుబడుతున్నాయి. ఈ విషయంలో ప్రభుత్వం నిలదీయడానికి విపక్షాలు సంయుక్తంగా వ్యూహం రచిస్తున్నాయి. ఢిల్లీ కారుబాంబు పేలుడు నేపథ్యంలో దేశ భద్రతా వ్యవస్థలపై మోదీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి కూడా విపక్షాలు సిద్ధంగా ఉన్నాయి. అలాగే విదేశాంగ విధానంలో లోపాలు, ద్రవ్యోల్బణ పరిస్థితి, నిరుద్యోగం కొత్త లేబర్ కోడ్స్ బీజేపీ కాకుండా ఉన్న రాష్ట్రాలకు నిధులను ఆపడం ప్రజా సమస్యలు తదితర అంశాలను కూడా రాబోయే రోజుల్లో బలంగా ప్రస్తావించాలని నిర్ణయం తీసుకున్నారు. వందేమాతరం గీతం 150 ఏళ్ల పూర్తయిన సందర్భంలో పార్లమెంట్‌లో ప్రత్యేక చర్చ కూడా జరుగనుంది.

**పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోయే 14 కీలక బిల్లులు**

ఈ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం 14 బిల్లులను టేబుల్‌పై పెట్టనున్నది. వాటిలో ముఖ్యంగా మణిపూర్ జీఎస్టీ (రెండో సవరణ) బిల్లు-2025, కేంద్ర ఎక్సైజ్ (సవరణ) బిల్లు-2025, నేషనల్ సెక్యూరిటీ సెస్ బిల్లు-2025, ప్రైవేట్ కంపెనీలకు అణు ఇంధన రంగంలో భాగస్వామ్యం కల్పించే చట్టం, సెక్యూరిటీస్ మార్కెట్ కోడ్ బిల్లు%-%2025, ఉన్నత విద్యా కమిషన్ బిల్లు%-%2025, జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు, దివాళా, దివాళా కోడ్ (సవరణ), పారదర్శక భూసేకరణ కోసం జాతీయ రహదారుల చట్టం (సవరణ), కంపెనీల చట్ట సవరణకు కార్పొరేట్ చట్టాల బిల్లులు ప్రభుత్వం చండీగఢ్‌కు రాష్ట్రపతి నేరుగా నిబంధనలు జారీ చేసే అధికారం ఇవ్వాలని ప్రతిపాదించిన బిల్లును, పలు పార్టీల అభ్యంతరాల తర్వాత ఉపసంహరించుకుంది.

**బీఏసీ సమావేశంలో ప్రతిపక్షాల సంపూర్ణ ఆగ్రహం**

లోక్‌సభ, రాజ్యసభ బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) సమావేశాలు ఆదివారం జరిగాయి.



సమావేశాల మొదటి రోజే రాజ్యసభలో ఎస్ఐఆర్‌పై స్వల్పకాల చర్చ చేపట్టాలని ప్రతిపక్ష నేతలు కోరారు. రాజ్యసభ చైర్మన్ సీపీ రాధాకృష్ణన్ నేతృత్వంలో భేటీ జరిగినప్పుడు, ప్రతిపక్షాలు సభ సజావుగా నడవడానికి సహకరిస్తామని చెప్పినాు ఎస్ఐఆర్ అంశంపై చర్చ తప్పనిసరిగా జరగాలని స్పష్టం చేశాయి. సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు ఎన్నికల సంస్కరణలపై చర్చ జరగాలని సూచించారు. చర్చకు అవకాశం ఇవ్వకపోతే సభా కార్యకలాపాలకు అడ్డంకులు రావడానికి ప్రభుత్వమే కారణమని హెచ్చరించారు. డిసెంబర్ 19 వరకు సాగబోయే ఈ శీతాకాల సమావేశాలలో ఎస్ఐఆర్‌ను "ఎన్నికల సంస్కరణలు లేదా పారదర్శక ఎన్నికల ప్రక్రియ" పేరిట చర్చించవచ్చని ప్రతిపక్షాలు వ్యాఖ్యానించాయి.

## భారత క్రీడారంగానికి ఇది 'సూపర్ హిట్' నెల

భారత క్రీడా రంగానికి గడిచిన నెల ఒక సూపర్ హిట్ నెలగా నిలిచిపోయిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభివర్ణించారు. తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 128వ ఎపిసోడ్‌లో ఆయన మాట్లాడుతూ.. పలు అంతర్జాతీయ క్రీడా పోటీలలో భారత క్రీడాకారులు సాధించిన అద్భుత విజయాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. క్రికెట్ నుంచి కబడ్డీ, బాక్సింగ్ వరకు వివిధ రంగాల్లో మన అథ్లెట్లు దేశానికి గర్వకారణంగా నిలిచారని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, "భారత క్రీడా రంగం పరంగా ఈ నెల ఒక సూపర్ హిట్‌గా నిలిచింది. ఐసీసీ మహిళల ప్రపంచ కప్ గెలవడంతో ఈ నెల ప్రారంభమైంది. ఆ తర్వాత కూడా క్రీడా మైదానాల్లో మన వాళ్ల జోరు కొనసాగింది. కొద్ది రోజుల క్రితం టోక్యోలో జరిగిన డెఫ్లింపిక్స్‌లో భారత క్రీడాకారులు 20 పతకాలు సాధించి, ఇప్పటివరకు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు" అని తెలిపారు. అంతేకాకుండా, భారత మహిళా కబడ్డీ జట్టు ప్రపంచ కప్‌ను కైవసం చేసుకోవడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. టోర్నమెంట్ ఆరంభం నుంచి చివరి వరకు ఆధిపత్యం ప్రదర్శించిన మన అమ్మాయిలు, గ్రూప్ స్టేజ్‌లోని అన్ని మ్యాచ్‌లలో విజయం సాధించారు. సెమీ-ఫైనల్‌లో ఇరాన్‌పై 33-21 స్కోరుతో గెలిచి ఫైనల్‌కు దూసుకెళ్లారు. తుదిపోరులో చైనీస్ తైపీ జట్టును 35-28 తేడాతో ఓడించి విశ్వవిజేతగా నిలిచారు. "మన మహిళా క్రీడాకారులు కబడ్డీ ప్రపంచ కప్ గెలిచి చరిత్ర సృష్టించారు. టోర్నమెంట్ అంతటా వారి అద్భుతమైన ప్రదర్శన ప్రతి భారతీయుడి హృదయాన్ని గెలుచుకుంది" అని మోదీ పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ, గ్రేటర్ నోయిడాలో జరిగిన వరల్డ్ బాక్సింగ్ కప్ ఫైనల్స్‌లోనూ భారత బాక్సర్లు పతకాల పంట పండించారు. ఈ టోర్నమెంట్‌లో మన క్రీడాకారులు మొత్తం 20 పతకాలు సాధించారు. ఇందులో తొమ్మిది స్వర్ణాలు, ఆరు రజతాలు, ఐదు కాంస్య పతకాలు ఉన్నాయి. అయితే, ఈ విజయాలన్నింటిలోనూ అంధుల మహిళా క్రికెట్ జట్టు సాధించిన ప్రపంచ కప్ విజయం అత్యంత ప్రత్యేకమైనదని ప్రధాని మోదీ అభివర్ణించారు. టోర్నీలో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా అజేయంగా నిలిచి కప్ గెలవడం వారి అసామాన్య ప్రతిభకు నిదర్శనమని అన్నారు.

## కొండగట్టులో భారీ అగ్నిప్రమాదం..

# కోట్లలో ఆస్తి నష్టం



జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టులో శనివారం రాత్రి ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ఈ దుర్ఘటనలో దాదాపు 32 బొమ్మల దుకాణాలు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. వ్యాపారులకు కోట్లాది రూపాయల నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. గత రాత్రి 11 గంటల సమయంలో కొండగట్టు ఘాట్ రోడ్డులోని అభయ హనుమాన్ విగ్రహం నుంచి ప్రధాన రహదారి వరకు ఉన్న బొమ్మల దుకాణాల్లో మంటలు చెలరేగాయి. సమీపంలో జరగనున్న సమ్మక్క సారలమ్మ జాతరను దృష్టిలో ఉంచుకుని వ్యాపారులు భారీ ఎత్తున బొమ్మలను కొనుగోలు చేసి దుకాణాల్లో నిల్వ ఉంచారు. ఒక్కో దుకాణంలో రూ.8 లక్షల నుంచి రూ.10 లక్షల విలువైన సామగ్రి ఉన్నట్లు తెలుస్తోంది.ప్రమాద సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకునేసరికి దుకాణాలు పూర్తిగా కాలిపోయాయి. తమ కళ్లెదుటే సర్వస్వం కాలిపోవడంతో వ్యాపారులు కన్నీరుమున్నీరుగా విలపించారు. వారి రోదనలతో ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మల్యాల, ధర్మపురి సీఐలు రవి, రాంనర్సింహారెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## తొలి విడతకు వెల్లువెత్తిన నామినేషన్లు

రాష్ట్రంలోని 31 జిల్లాల్లో డిసెంబర్ 11న జరగనున్న మొదటి దశ ఎన్నికల కోసం సర్పంచ్ పదవులకు భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి. మొత్తం 4,236 గ్రామ పంచాయతీలకు గాను 25,654 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. నామినేషన్ల చివరి రోజైన శనివారం ఒక్కరోజే 17,940 మంది తమ పత్రాలు సమర్పించడం విశేషం.అటు వార్డు సభ్యుల స్థానాలకు కూడా తీవ్రమైన పోటీ నెలకొంది. రాష్ట్రవ్యాప్తంగా 37,440 వార్డులకు 82,276 నామినేషన్లు దాఖలయ్యాయని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదివారం వెల్లడించింది. ప్రస్తుతం అధికారులు నామినేషన్ల పరిశీలన ప్రక్రియ చేపట్టారు. అర్హులైన అభ్యర్థుల జాబితాను ఆదివారం రాత్రికి ప్రకటించే అవకాశం ఉంది. నామినేషన్లపై అభ్యంతరాలను డిసెంబర్ 1న స్వీకరించి, 2వ తేదీన పరిష్కరిస్తారు. నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబర్ 4 చివరి తేదీ.షెడ్యూల్ ప్రకారం తొలి విడత పోలింగ్ డిసెంబర్ 11న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుంది. అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడిస్తారు. రాష్ట్రంలో మొత్తం 12,728 గ్రామ పంచాయతీలకు, 1,12,242 వార్డులకు మూడు దశల్లో (డిసెంబర్ 11, 14, 17) ఎన్నికలు నిర్వహిస్తున్నారు.15వ ఆర్థిక సంఘం నుంచి గ్రామ పంచాయతీలకు రావాల్సిన రూ.3,000 కోట్ల నిధులు 2026 మార్చి 31కి మురిగిపోనున్న నేపథ్యంలో, రాష్ట్ర కేబినెట్ ముందుగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు తుది తీర్పు వచ్చిన తర్వాతే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై నిర్ణయం తీసుకోనున్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకుండా, బీసీలకు 17.08 శాతం రిజర్వేషన్లు కేటాయించారు.

# ట్రిపుల్ ఆర్‌కు కేంద్రం ఆమోదం

సమీక్షించారు. ఈ దస్త్రం రాష్ట్ర భవిష్యత్‌ను క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు విభాగాల్లో విభజించి రూపొందించబడిందని, లక్షలాది మంది ప్రజల అభిప్రాయాలతో పాటు విశ్వస్థాయి నిపుణుల సూచనలతో ముసాయిదా సిద్ధమైందని చెప్పారు. ఓఆర్ఆర్ లోపలి 2,170 చదరపు కిలోమీటర్ల పరిధిని సేవారంగ కేంద్రంగా అభివృద్ధి చేస్తూ కాలుష్యకర పరిశ్రమలను బయటకు తరలించేందుకు చర్యలు చేపడతామని సీఎం వివరించారు. మూసీ ప్రక్షాళన, చెరువుల సంరక్షణ, రోడ్ల విస్తరణ, మెట్రో విస్తరణ వంటి కీలక నగరాభివృద్ధి కార్యక్రమాలు ఈ దశలో అమలు కానున్నాయని తెలిపారు. ఓఆర్ఆర్ వెలుపల నిర్మించనున్న రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) ప్రాజెక్టుకు కేంద్రం సూత్రప్రాయ ఆమోదం ఇచ్చిందని, 320 కి.మీ పొడవుతో నిర్మించబోయే ఈ రింగ్ రోడ్ హైదరాబాద్‌కు రెండో మణిహారంగా నిలుస్తుందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆర్ఆర్ఆర్%-%ఓఆర్ఆర్ మధ్య ప్రాంతాన్ని ప్యూర్ జోన్‌గా అభివృద్ధి చేసి పెట్టుబడులకు ప్రత్యేక విధానాలు అమలు చేస్తామని చెప్పారు. హైదరాబాద్%-%బెంగళూరు, హైదరాబాద్%-%అమరావతి, అమరావతి%-%చెన్నై మధ్య గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేలు, బుల్లెట్ ట్రెయిన్ ఏర్పాటుకు కూడా కేంద్రం సూత్రప్రాయ సమ్మతి తెలిపిందని వెల్లడించారు. ప్యూర్ జోన్‌ను మచిలీపట్నం పోర్టుతో అనుసంధానించి ఎగుమతి%-%దిగుమతులకు మెరుగైన అవకాశాలు కల్పించనున్నామని అన్నారు. వరంగల్‌లో కొత్త అంతర్జాతీయ విమానాశ్రయం, అదిలాబాద్, కొత్తగూడెం, రామగుండంలో విమానాశ్రయాల ఏర్పాటుతో రాష్ట్ర కనెక్టివిటీ మరింత బలోపేతం అవుతుందని వివరించారు. 2030ల వరకే కాకుండా, 2047లో దేశం 100 ఏళ్ల స్వాతంత్ర్యోత్సవాలను జరుపుకునే నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలోని 5% వాటాను కనీసం 10% శాతానికి పెంచేందుకు ప్రపంచ



దేశాలతో పోటీ చేసే అభివృద్ధి నమూనాను అమలు చేయనున్నట్లు తెలిపారు. నాలెడ్జ్ హబ్‌గా విద్యా వ్యవస్థను మారుస్తూ అంతర్జాతీయ విద్యాసంస్థలను తీసుకురావడంపై ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. డిసెంబర్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రజాపాలన ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. మక్తల్, కొత్తగూడెం, హుస్నాబాద్, ఆదిలాబాద్, నర్సంపేట, దేవరకొండలలో జరిగే ఈ ఉత్సవాల్లో సీఎం పాల్గొంటారని చెప్పారు. 7న ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యా అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం, 8, 9 తేదీల్లో గ్లోబల్ సమ్మిట్, 13న మెస్సీ ఆడే ఫ్రెండ్లీ మ్యాచ్ రాష్ట్ర ప్రజలను ఆకట్టుకోనున్న ముఖ్య కార్యక్రమాలుగా పేర్కొన్నారు.



## సోనియా-రాహుల్‌పై

# మరో ఎఫ్ఐఆర్

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీని ఎన్నాళ్లుగానో వెంటాడుతున్న నేషనల్ హెరాల్డ్ వివాదంలో మరో ముఖ్యమైన మార్పు వెలుగుచూసింది. ఈ కేసులో ప్రధాన బాధ్యులుగా భావిస్తున్న పార్టీ సీనియర్ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఢిల్లీ పోలీసులు ఆదివారం కొత్త ఎఫ్ఐఆర్‌ను నమోదు చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇచ్చిన ఫిర్యాదును ఆధారంగా చేసుకుని ఈ చర్య తీసుకున్నట్లు తెలుస్తోంది. వారి వెంట ఈ కేసులో సహనిందితులుగా ఉన్న కాంగ్రెస్ నాయకులు సుమన్ దుబే, శామ్ పిట్రోడా, అలాగే యంగ్ ఇండియన్, అసోసియేటెడ్ జర్నల్స్, దాని ప్రమోటర్ సునీల్ భండారీ తదితరులపై కూడా ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. అదనంగా, మనీ లాండరింగ్ నిరోధక చట్టంలోని 66(2) అధికారం ఆధారంగా ఎఫ్ఐఆర్ దాఖలు చేయాలని ఈడీ ముందడుగు వేసిందని విశ్వసనీయ వర్గాలు వెల్లడిస్తున్నాయి. తాజా కేసు నేపథ్యంలో కాంగ్రెస్, బీజేపీ మధ్య ఆరోపణలు తీవ్రరూపం దాల్చాయి. ఈ ఎఫ్ఐఆర్‌ను కారణంగా చూపించి సోనియా, రాహుల్‌లకు వేధింపులు పెంచడానికి ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా చవకబారు రాజకీయాలు చేస్తున్నారని కాంగ్రెస్ నేతలు జైరాం రమేశ్, అభిషేక్ సింఘ్వీ, ప్రమోద్ తివారీ మండిపడ్డారు. ఇది వారి అసురక్షిత భావానికి నిదర్శనమని వారు వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఆరోపణలను బీజేపీ సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్ ఖండిస్తూ పూర్తిగా తోసిపుచ్చారు.

# మరో 37 మంది మావోయిస్టుల లొంగుబాటు

### మావోయిస్టు సంస్థకు మరో భారీ షాక్

(మొదటి పేజీ తరువాయి)

దంతెవాడ: ఛత్తీస్‌గఢ్‌లోని మావోయిస్టు సంస్థకు మరో భారీ షాక్ తగిలింది. బస్తర్ డివిజన్‌లో ఉన్న దంతెవాడ జిల్లాలో ఆదివారం (నవంబర్ 30) మొత్తం 37 మంది మావోయిస్టులు అధికారుల ముందుకు వచ్చి శరణు కోరారు. వీరిలో 27 మంది వద్ద కలిపి రూ.65 లక్షల బహుమతి ఉంది. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం చేపడుతున్న 'పూనా మర్గం' (మంచి దారికి మరలి) కార్యక్రమం ప్రభావంతో వీరు లొంగుబాటుకు ముందుకొచ్చారని పోలీసులు వెల్లడించారు. లొంగిన వారిలో 12 మంది మహిళా మావోయిస్టులు ఉండటం విశేషం. హింసను విడిచిపెట్టి సాధారణ జీవితంలో కలవాలని దంతెవాడ పోలీసులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. తాము ఇకపై హింసా మార్గం వద్దని, ప్రభుత్వ పునరావాస విధానంపై పూర్తి నమ్మకం ఉందని మావోయిస్టులు తెలిపారు. దంతెవాడలోని డీఆర్జీ కార్యాలయంలో ఉన్నతాధికారుల సమక్షంలో వారు అధికారికంగా లొంగిపోయారు. వారి వద్ద నుండి పెద్ద మొత్తంలో తుపాకులు, కార్ట్రిడ్జ్‌లు, పేలుడు ద్రవ్యాలు ఇతర సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 2024-25లో జరిగిన ఆపరేషన్లు, ఎన్‌కౌంటర్లు, అలాగే రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పునరావాస ప్రయోజనాలు మావోయిస్టులను హింస వదిలేలా ప్రోత్సహించాయని ఎస్పీ రాయ్ వివరించారు. గత 20 నెలల్లో దంతెవాడలో 508 మంది మావోయిస్టులు లొంగగా, వారిలో 165 మంది గతంలోనే అండర్‌గ్రౌండ్‌లో పనిచేసినవారని ఆయన తెలిపారు.

### తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

# 11మంది దుర్మరణం

తమిళనాడులో ఆదివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శివగంగ జిల్లాలోని తిరుపత్తూర్ సమీపంలో రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొన్నాయి. ఈ దుర్ఘటనలో ఒక చిన్నారితో సహా 11 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. వివరాల్లోకి వెళితే, ఒక బస్సు తిరుప్పూర్ నుంచి కారైకుడి వస్తుండగా... మరో బస్సు కారైకుడి నుంచి దిండిగల్‌కు ప్రయాణిస్తోంది. తిరుపత్తూర్ వద్దకు రాగానే ఈ రెండు బస్సులు ఢీకొన్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు సహాయక చర్యలు చేపట్టి, క్షతగాత్రులను శివగంగ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమిళనాడులో వారం రోజుల వ్యవధిలోనే ఇలాంటి ఘోర ప్రమాదం జరగడం ఇది రెండోసారి కావడం గమనార్హం. నవంబర్ 24న తెన్కాశి జిల్లాలో రెండు ప్రైవేట్ బస్సులు ఢీకొన్న ఘటనలో ఐదుగురు మహిళలు సహా ఆరుగురు మరణించగా, 56 మంది గాయపడ్డారు. ఆ ప్రమాదానికి డ్రైవర్ అతివేగమే కారణమని పోలీసులు నిర్ధారించారు. ఆ ఘటనలో మృతుల కుటుంబాలకు సీఎం ఎంకే స్టాలిన్ రూ. 3 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు.

# ప్రజల సంపదను కాంగ్రెస్ ఏటీఎంగా మార్చింది

9,300 ఎకరాల పారిశ్రామిక భూమిని పరిశ్రమల అభివృద్ధి కోసం కేటాయించాయని కేటీఆర్ గుర్తుచేశారు. కానీ హిల్ట్‌పి కింద ఆ భూములను అత్యల్ప ధరలకు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించి, వేల కోట్ల రూపాయల విలువైన భూమిని చట్టబద్ధం చేసే ప్రక్రియ ప్రారంభించారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న తొందరపాటు ఈ విధానంలో భారీ అవినీతి దాగి ఉన్నట్టు స్పష్టం చేస్తోందన్నారు. ఓఆర్ఆర్ వెలుపల ఉన్న కాలుష్య పరిశ్రమలను తరలించాలని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, వాస్తవానికి వేల కోట్ల విలువైన భూములను చేజిక్కించుకోవడమే అసలు ఉద్దేశమని కేటీఆర్ పేర్కొన్నారు. తరలించాల్సిన పరిశ్రమలకు ప్రత్యామ్నాయ స్థలాలు కూడా ఈ పథకంలో చూపలేదని విమర్శించారు. ఈ నిర్ణయాల వల్ల కొత్త పరిశ్రమలు ఏర్పడటం కాకుండా పాత పరిశ్రమల స్థానంలో పెద్ద భవనాలు, కమర్షియల్ ప్రాజెక్టులు పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ పాలసీ కొద్దిమంది కాంగ్రెస్ నేతలు, ప్రభావవంతమైన రియల్ ఎస్టేట్ గుంపులు, ముఖ్యమంత్రికి దగ్గరగా ఉన్న వ్యాపారవేత్తలు మరియు కుటుంబ సభ్యులకే లాభం చేకూర్చేలా రూపొందించబడింది.

# మహిళలపై పెరుగుతున్న హింసను ప్రతిఘటిద్దాం..

## మహిళాల హక్కుల పరిరక్షణ కోసం ఐక్య పోరాటాలు చేద్దాం.

## ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి.

## సంగారెడ్డి లో మహాసభల కరపత్రం విడుదల.



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 30 :** అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం 14వ జాతీయ మహాసభలు 2026 జనవరి 25 నుండి 28,వరకు హైదరాబాద్ నగరంలోజరగనున్నాయని ఐద్వా జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు జి సునీత,నాయిని లలితఅన్నారు.ఈరోజు కేవల్ కిషన్ భవన్ సంగారెడ్డిలో జరిగిన ఐద్వా జిల్లా కమిటీ సమావేశం అనంతరం మహాసభల కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న హింసను ప్రతిఘటించి,ఐక్య పోరాటాలు, ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు.మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో ఐద్వా జాతీయ మహాసభలు జరుగుతున్నాయని,దేశ నలుమూలల నుండి 1000 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని అన్నారు.నాలుగు రోజులపాటు జరిగే ఈ మహాసభలలో దేశవ్యాప్తంగా మహిళలు ఎదుర్కొనే ప్రధాన సమస్యలు చర్చించి భవిష్యత్ కార్యాచరణ,మహిళా ఉద్యమాలకు,దిశా నిర్దేశం చేయనున్నారని తెలిపారు.జాతీయ సంఘమైన ఐద్వా,మహిళల సమాన హక్కులు, విద్య,వైద్యం, బాల్యవివాహాల నిషేధం,వరకట్న వేధింపుల నిరోధానికి,పని ప్రదేశంలో లైంగిక వేధింపులు,స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ల తదితర సమస్యలపై అనేక పోరాటాలు చేసిందని అన్నారు.ఈ మహాసభల సందర్భంగా మహిళల స్వేచ్ఛ, సమానత్వం,ఉపాధి,అధిక ధరలు,అణిచివేతలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా మహిళలను,బాలికలను చైతన్యవంతం చేస్తూ సెమినార్లు,సదస్సులు,చర్చ గోస్టులు నిర్వహిం చడం జరుగుతుందని అన్నారు.మహిళా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసేందుకు అభ్యుదయవా దులు, శ్రేయోభిలాషులు,సోదర ప్రజానీకం,ఆర్థికంగాసహ కరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సుజాత,మల్లేశ్వరి,మమత,యశోద,మంజుల,జ్యోతి,మనీ తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాద వితరణ మహాభాగ్యం : సుర్వి నరసింహ గౌడ్

**చౌటుప్పల్. నవంబర్ 30. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయంలో ఆదివారం నిత్య అన్నప్రసాద వితరణ లో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్-మంజుల దంపతులు కూతురు అల్లుడు కొండూరు ప్రణయ-భార్గవ్, కుటుంబ సభ్యులు సత్యనారాయణ-పద్మ, మునుకుంట్ల సత్యనారాయణ, దొనకొండ కృష్ణ,సుర్వి జగత్ కుమార్,మహేష్ లచే అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అన్నదాన ప్రభు మాట్లాడుతూ... అయ్యప్ప మాల వేసుకున్న భక్తులకు అన్న ప్రసాద వితరణ మహాభాగ్యంగా భావిస్తున్నామన్నారు. ఈ భూమి మీదా జీవిస్తున్న ప్రతి ప్రాణిలో భావంతుడు ఉంటాడు అందుకే మనం నిత్యం దేవుని నామస్మరణ చేసుకుంటూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గుప్త గురుస్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి,ఉపాధ్యక్షులు తూర్పటి శంకర్ గురుస్వామి,ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి, గురుస్వాములు,కంచరకుంట్ల వెంకటరెడ్డి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,సుక్క సుదర్శన్,ఉస్కాగుల నాగరాజు,మోపర్తి దేగేశ్వర్ రావు,గుత్తికొండ సుధీర్,బోరేం రాజశేఖర్ రెడ్డి, బొడిగె బాలకృష్ణ,తిరందాస్ జగన్నాథం,కుంటల శశికాంత్,పాశం కృష్ణ,దేప అనిల్,దొర్నాల పాండు,గుండెబోయిన అంజయ్య,పెంబర్ల గణేష్, పల్సం రాజేష్,బద్దం మధుసూదన్ రెడ్డి, బోరేం శ్రవణ్ కుమార్ రెడ్డి,ఇమ్మడి ఈశ్వర్,మంద విజయ్ రెడ్డి, ఎస్.ఆర్.సి తెజేశ్వర్,చెరుకుపల్లి కౌశిక్ రెడ్డి, జోగేరందర్, తదితరులు పాల్గొన్నారు.



# గీతా జయంతి ఉత్సవాలకు ముస్తాబైన వేణుగోపాలస్వామి ఆలయం

**పెబ్బేరు నవంబర్ 30 సూర్య న్యూస్ :** గీతా జయంతి ఉత్సవాలకు పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలోనీ శ్రీశ్రీ శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం ముస్తాబయింది. గీతా జయంతి ఉత్సవాలను శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ భూమి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గీతా జయంతి సందర్భంగా సోమవారం ఆలయాలంలో ఉదయం 6 గంటలకు నుండి వేణుగోపాలస్వామి వారికి అభిషేకాలు మరియు పూజా కార్యక్రమాలు. 7 గంటల గీతా పారాయణం. పట్టణంలోని 8 గంటలకు బ్రహ్మంగారి ఆలయం నుంచి వేణుగోపాలస్వామి ఆలయం వరకు వేణుగోపాలస్వామి, నారాయణస్వామి ప్రతిమలతో భాజా భజంత్రీలతో భజనలు చేస్తు ఊరేగింపు కార్యక్రమం జరుగును. ఉదయం 10 గంటలకు ఆలయంలో హెూమం. 12 గంటలకు ప్రముఖులచే ప్రవచనాలు స్వామివారి దర్శనాలు ఉండును అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం మహిళా బృందాలచే కోలాట కార్యక్రమాలు అనంతరం భజన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గీతా జయంతి ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వేణుగోపాలస్వామి కృపకు పాత్రులు కావాలని కమిటి సభ్యులు కోరారు.



### గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా

# ప్రజలు సహకరించాలి

- జిల్లా యస్పి శరత్ చంద్ర పవర్ ఐపీఎస్
- పంచాయతీ ఎన్నికల దృష్ట్యా గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం
- ప్రతి ఒక్కరు ఎన్నికల నియమాలు, నిబంధనలు పాటించాలి



**నల్గొండ నవంబర్ 30 తర్వాత సూర్య :** రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలు దృష్ట్యా, ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరగడానికి ప్రజలు సహకరించాలని అన్నారు.చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని గుండ్రంపల్లి,సుంకనేపల్లి ,ఏపూరు గ్రామాల ప్రజలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని,ఎలాంటి గొడవలు, గ్రూప్ తగాదాలు, ర్యాలీలు, అల్లర్లు జరుగకుండా పోలీసులకు సహకరించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమాలు అమల్లో ఉన్నందున ఎవరైనా ఓటర్లను బెదిరించడం, బలవంతం చేయడం, ప్రలోభపెట్టడం వంటి చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.గ్రామల్లో డబ్బు,మద్యం బహుమతులు పంపిణీ సరఫరా చేయకూడదని ప్రజలు కూడా ఎన్నికల సమయంలో ఎలాంటి ప్రలోభాలకు తలోగ్గకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవడానికి పోలీస్ శాఖ పటిష్ట కార్యాచరణ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఎవరైనా ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తున్నా ప్రలోబాలకు గురి చేసిన డయల్ 100 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ను తెలిపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి సిఐ నాగరాజు,చిట్యాల ఎస్ఐ మధుబాబు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బిస్లరీ ఇంటర్నేషనల్ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

### యూనియన్ పెట్టుకుంటే కార్మికులను తొలగిస్తారా..?






**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 30:** పాశమైలారం బిస్లరీ పరిశ్రమలో తొలగించిన కార్మికులను వెంటనే తీసుకోవాలి చట్టాన్ని ఉల్లంఘిస్తున్న బిస్లరి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి పాశమైలారం ఇండస్ట్రియల్ క్లస్టర్ (సిఐటియు) కన్వీనర్ యూనియన్ అధ్యక్షుడు అతిమేల మానిక్ అన్నారు.30 రోజులకు చేరుకున్న బిస్లరీ కార్మికుల ఆందోళన అయినా కూడా కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా యాజమాన్యం మొండివైఖరి ప్రదర్శిస్తుందని ఆయన తెలిపారు. పరిశ్రమ యజమాన్యంపై కార్మిక శాఖ కూడా చూసి చూడనట్టు వివరిస్తుందని కార్మికుల సమస్యలు పరిష్కరించి కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకొవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాజు బిస్లరీ యూనియన్ జనరల్ సెక్రెటరీ శేఖర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు కోశాధికారి నవీన్ జాయింట్ సెక్రెటరీ అజయ్ సిఐటియు నాయకులు వెంకటేష్ చంద్రయ్య శ్రీనివాస్ యాదగిరి బిస్లరి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నైషితరాజ్ యాదవ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి

సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 30(ప్రభాత సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన ఆవుల దుర్గయ్య యాదవ్- ఐలమ్మ,మారమ్మ దంపతుల కుమారుడు ఆవుల రాజు యాదవ్- మౌనిక దంపతుల కుమార్తె నైషితరాజ్ యాదవ్ మొదటి జన్మదిన వేడుకలు రాఘవేంద్ర గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నైషితరాజ్ యాదవ్ జన్మదిన వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి ఈ కార్యక్రమంలో వార్త మిర్రర్ సీఈవో బద్దుల శ్రీధర్ యాదవ్, బి కే యాదవ్ ఫౌండేషన్ చైర్మన్ బద్దుల మురళీకృష్ణ యాదవ్, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, సిపిఐ నాయకులు పందుల యాదగిరి గౌడ్, మునుగోడు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బచ్చన గోని కిరణ్ యాదవ్, గునిగంటి రాజు గౌడ్, బద్దుల రాందేవ్ యాదవ్, మారగోని శంకర్ గౌడ్, బద్దుల మురళి యాదవ్, పల్లె ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## అయ్యప్ప స్వాములకు అన్నదానం



**పెబ్బేరు . నంబర్ 30 ప్రభాత సూర్య:** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయంలో . అయ్యప్ప స్వామికి ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు మాణిక్యాల.నాగరాజు గురుస్వామి ధర్మపత్ని. మహేశ్వరి. కూతురు ప్రసన్న లక్ష్మి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు. ఈశ్వర్ గురుస్వామి. ప్రదీప్ గౌడ్ గురుస్వామి. బాలవర్ధన్ గురుస్వామి. వీర బొజ్జ గురు స్వామి .వెంకటేశ్వర్ రెడ్డి గురుస్వామి. శాంతన్న స్వామి. మణికంఠలు.కన్నె స్వాములు గురు స్వాములు. తదితరులు. వీరాచారి. సూర్యవంశం పరుశరాముడు.పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలి


### బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు నర్రి నరసింహ



సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 30(ప్రభాత సూర్య): రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు నర్రి నరసింహ అన్నారు. ఆదివారం నారాయణపురం మండల కేంద్రంలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. అధిష్టానం ఎవరి పేరు ప్రకటించిన వారిని గెలిపించుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్త సైనికుడి లాగా పనిచేసి సర్పంచ్, వార్డు మెంబర్లను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం, లారీ బిక్షం, నాయకులు జక్కిడి ధన్వంత్ రెడ్డి, పల్లె గోవర్ధన్ రెడ్డి, బొడ్డుపల్లి గాలయ్య, జక్కిడి యాదిరెడ్డి, వడ్డేపల్లి రాములు, అంతటి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు..

## కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచ్ టికెట్ కేటాయించాలి

### గ్రామ శాఖ అధ్యక్షునికి వినతి పత్రం అందచేసిన- కాంగ్రెస్ నాయకులు కైసర్



**సంస్థాన్ నారాయణపురం,నవంబర్30(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ కైసర్ ఆదివారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి కి వినతి పత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాల కాలం నుండి యూత్ కాంగ్రెస్ నాయకునిగా,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పార్టీ పిలుపు మేరకు కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ పార్టీ విధేయుడిగా ఉంటూ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసే అభ్యర్థుల గెలుపుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేశానన్నారు.ప్రస్తుత మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గతంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులుగా పోటీ చేసినప్పటి నుండి నేటి వరకు ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు బూత్ స్థాయిలో పని చేయడం జరిగింది అని ఆయన తెలిపారు.కావున తను పార్టీకి చేసిన సేవలు గుర్తించి ప్రస్తుతం జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా తనను నియమించాలి అని ఆయన గ్రామ శాఖ కు వినతి పత్రంలో కోరారు.పార్టీ టికెట్ ఇస్తే భారీ మెజారిటీతో విజయం సాధిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదగిరి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం మల్లయ్య,మునుగోడు నియోజకవర్గం ఐఎన్టీయూసీ అధ్యక్షులు ఎస్కే బడేసాబ్,కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాతి నరేష్ గౌడ్,చుక్క సైదులు,జక్కలి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదులో నూతన భవనంతో ఐసిఏఐ మౌలిక వసతుల విస్తరణకు మరో ముందడుగు

### దేశవ్యాప్తంగా ఆధునిక, సాంకేతిక రంగాలలో ముందుండాలి

### ఐసిఏఐ కొత్తన భవన నిర్మాణం విద్యార్థుల సంకల్పానికి కేంద్ర బిందువుగా నిలుస్తుంది

### ఐసిఏఐ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన చరణ్‌జోత్ సింగ్ నందా





**కూకట్ పల్లి, నవంబర్ 30 (ప్రవత సూర్య) :** వృత్తి రంగం అభివృద్ధి పెరుగుతున్న నేపథ్యంలో సభ్యులు, విద్యార్థుల అవసరాలను తీర్చేందుకు దేశవ్యాప్తంగా మౌలిక వసతులను బలోపేతం చేస్తున్న ఐసిఎఐ, ఆదివారం హైదరాబాద్ బ్రాంచ్ (ఎస్ఐఆర్ సి) కొత్త భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిఎఐ అధ్యక్షుడు సిఎ. చరణ్‌జోత్ సింగ్ నందా, ఉపాధ్యక్షుడు సిఎ. ప్రసన్న కుమార్, సెంట్రల్ %డ% రీజినల్ కౌన్సిల్ సభ్యులు, అలాగే హైదరాబాద్ బ్రాంచ్ మేనేజ్‌మెంట్ కమిటీ, సిఎ. దయానీవాస్ శర్మ, ఛైర్మన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కమిటీ, హైదరాబాద్ బ్రాంచ్, ఎ. ముప్పాల శ్రీధర్, వైస్-చైర్మన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కమిటీ హైదరాబాద్ బ్రాంచ్‌సిఎ. రేవతి, ఎస్.ఆర్. రఘునాథన్, ఛైర్‌పర్సన్, ఎస్ ఐ ఆర్ సి సిఎ. భాను నారాయణ వై.వి, ఖజాంచి, ఎస్ఐఆర్ సి, సిఎ. చెంగల్ రెడ్డి రామిరెడ్డి, రీజినల్ కౌన్సిల్ సభ్యులు సిఎ. మందవ సునీల్ కుమార్, రీజినల్ కౌన్సిల్ సభ్యులు, సిఎ. దీపక్ లడ్డా, రీజినల్ కౌన్సిల్ సభ్యులు, సిఎ. యర్ర తిరుపతయ్య, రీజినల్ కౌన్సిల్ సభ్యులు, సిఎ. చిన్న సీతారామి రెడ్డి, ఏ ఛైర్మన్, హైదరాబాద్ బ్రాంచ్, సిఎ. గిర్ధారి లాల్ తోష్నివాల్, వైస్-ఛైర్మన్ హైదరాబాద్ బ్రాంచ్, సిఎ. రామరావు కరుమంచి, కార్యదర్శి, హైదరాబాద్ బ్రాంచ్ ఎ. సీలం నాగ హర్షవర్ధన్ రెడ్డి ఖజాంచి, హైదరాబాద్ బ్రాంచ్ ఎ. ముగ్గర సాయి చరణ్ రెడ్డి, ఛైర్మన్, ఎస్ ఐ సి ఏ ఎస్ ఏ హైదరాబాద్ బ్రాంచ్, సిఎ. గోనుగుంట మురళి, కో ఛైర్మన్, ఎస్ ఐ సిఎ ఎస్ఎ, హైదరాబాద్ బ్రాంచ్‌సిఎ. ఉప్పలపాటి సారన్ కుమార్ సభ్యులు, హైదరాబాద్ బ్రాంచ్ ఎ. కుమార్ పాల్ టేటెడ్, సభ్యులు, హైదరాబాద్ బ్రాంచ్ ఎ. శైలేష్ ఖండేల్వాల్, సభ్యులు, హైదరాబాద్ బ్రాంచ్, అదనంగా వృత్తి సంఘానికి చెందిన అనేక మంది సీనియర్ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐసిఎఐ అధ్యక్షులు సిఎ. చరణ్‌జోత్ సింగ్ నందా మాట్లాడుతూ సంస్థ యొక్క అవస్థాపన బలోపేతం, వృత్తి ప్రామాణికతను పెంపొందించాలనే ఐసిఎఐ సంకల్పానికి కేంద్రబిందువుగా నిలుస్తోంది. కొత్త బ్రాంచ్ భవనాలు శిక్షణ, జ్ఞాన వేదికలు, విద్యార్థుల అభివృద్ధికి కేంద్రాలుగా పని చేస్తాయి. ఇవి భవిష్యత్ ఛార్టర్డ్ అకౌంటెంట్ల తరం కోసం శక్తివంతమైన పునాది అవుతాయి. ఐసిఎఐ ఉపాధ్యక్షులు సిఎ. ప్రసన్న కుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆధునిక, సాంకేతికత ఆధారిత, సులభప్రాప్యత కలిగిన అవస్థాపనపై ఐసిఎఐ నిరంతరం పెట్టుబడి పెడుతోంది. రాబోయే హైదరాబాద్ బ్రాంచ్, సభ్యులకు, విద్యార్థులకు ఉన్నత నాణ్యతా సేవలను అందించడానికి మా సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుంది." ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కమిటీ ఛైర్మన్ సిఎ. దయానీవాస్ శర్మ పేర్కొన్నారు: "కొత్త అవస్థాపన నిర్మాణం మా బ్రాంచ్‌కి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశం. ప్రస్తుతం ఉన్న సదుపాయాలు పెరుగుతున్న అవసరాలను తీర్చడానికి పరిపూర్ణంగా లేవు. కొత్త భవనం బ్రాంచ్ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి కావలసిన విస్తృత స్థలం, సౌకర్యాలు మరియు వృత్తి కార్యక్రమాలకు అనుకూలమైన వాతావరణాన్ని అందిస్తుంది." వైస్-ఛైర్మన్ సిఎ. ముప్పాల శ్రీధర్ తెలిపారు "రాబోయే కొత్త భవనం విద్యార్థులకు ఎంతో మేలును కలిగిస్తుంది. సిఎ విద్యార్థుల మారుతున్న అకడమిక్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ అవస్థాపన ప్రతిపాదన జాగ్రత్తగా రూపొందించబడింది. ఈ సౌకర్యంలో అత్యాధునిక తరగతి గదులు, సమకాలీన అధ్యయన వనరులు, మరియు అభ్యాసానికి అనుకూల వాతావరణం ఉంటాయి. ఇది విద్యార్థుల విద్యా ప్రయాణాన్ని మాత్రమే కాదు, వారి వృత్తి ఆశయాలను కూడా స్ఫూర్తి పరుస్తుంది." హైదరాబాద్ బ్రాంచ్ ఛైర్మన్ సిఎ. చిన్న సీతారామి రెడ్డి %ూ% అందరినీ ఆహ్వానిస్తూ, కొత్త భవన భూమి పూజ కార్యక్రమం బ్రాంచ్‌కు ఒక గర్వకారణమైన మైలురాయి అని పేర్కొన్నారు.ఇది వృద్ధి, పురోగతి, మరియు కొత్త అవకాశాల సంకేతం అని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద అకౌంటింగ్ సంస్థగా ఐసిఎఐ స్థిరమైన అడుగులు ఈరోజు ఐసిఎఐ ప్రపంచంలోనే అతిపెద్ద అకౌంటింగ్ సంస్థగా, కింది శక్తివంతమైన అవస్థాపనతో ముందుకు సాగుతోంది:

- 5 రీజినల్ కౌన్సిల్స్
- 185 బ్రాంచ్‌లు
- జైపూర్, హైదరాబాద్, కోల్‌కతాలో సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్
- 134 ఆడిటోరియంలు & సెమినార్ హాల్స్
- 164 IT సెంటర్స్
- 200ం రీడింగ్ రూములు %డ% లైబ్రరీలు
- 6 డేటా అనలిటిక్స్/ఫోరెన్సిక్ ల్యాబ్స్
- ఈ సదుపాయాలన్నీ కలిసి, భవిష్యత్తుకు సిద్ధమైన వృత్తి వాతావరణ నిర్మాణంలో ఐసిఎఐ కట్టుబాటు ఎంత బలంగా ఉందో ప్రతిబింబిస్తాయి. సభ్యులు మరియు విద్యార్థులకు ప్రపంచప్రమాణాల సేవలను అందించేందుకు ఐసిఎఐ మౌలిక సామర్థ్యాలను మరింత బలోపేతం చేస్తోంది.

# అన్నమయ్యపురంలో ఘనంగా అంకిత భావ దినోత్సవం వేడుకలు....



శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : అన్నమయ్యపురంలో పద్మశ్రీ శోభారాజు ఆధ్వర్యంలో అన్నమాచార్య భావనా వాహిని నిర్వహించిన అంకిత భావ దినోత్సవం - 2025 భక్తి, ప్రేమ, ఆప్యాయతల నడుమ ఎంతో ఘనంగా జరిగింది. సాయంత్రం ఐదు గంటలకు విష్ణు సహస్రనామ స్తోత్రము, లక్ష్మీ అష్టోత్తరం, అన్నమయ్య అష్టోత్తరం పారాయణంతో కార్యక్రమం ప్రారంభమై, ఆరు గంటలకు శ్రీమతి శైలజ అశోక్ మున్ననూరి స్వాగత ప్రసంగంతో ప్రధాన వేడుక ప్రారంభించారు. అనంతరం శ్రీ వల్లభ శంఖనాదం, వేద పండితులచే వేదపఠనం, నాదస్వర వాదనం భక్తులను ఆధ్యాత్మికతలో ముంచెత్తాయి. తరువాత శైలజ అన్నమాచార్య భావనావాహిని లక్ష్యాలు, సేవలు గురించి వివరించారు.ఈ సందర్భంగా చైత్ర, రమిత, ఆశ్రిత, సహస్ర, అక్షయ్, అక్షయ, గమ్య, కర్ణిక, కృతిక, పూర్వి, మానస్, సుమలత, మాధురి, అంబికా, పార్వతి, సుధా రమణి, లక్ష్మి, సందీప్, జయశ్రీ, దుర్గా సింధూర, శర్మ తదితరులు సమిష్టిగా "హరియవతారమీతడు, గణరాజ-గుణరాజ, నారాయణతే, ఆకటి వేళలో, ద్వారకా తిరుమల గోవిందుడు, చాలదా హరినామ, ఊంజల సేవ స్వరమే డోలికగా" అనే అన్నమయ్య సంకీర్తనలను తమ మధుర స్వరాలతో ఆలపించి విచ్చేసిన భక్తుల హృదయాలను హత్తుకున్నారు.అనంతరం నృత్య కళాకారులు "పొడగంటిమయ్యా" (భారతి కూచిపూడి నృత్య కళాసంస్థ - గురువు డా. చింత శివ ఆదినారాయణ "తందనానా" (నిత్యశ్రీ నృత్య అకాడమీ - గురువు శ్రీమతి రాజిత శేఖర్ "వచ్చెను అలివేలు మంగా" పతంజలి కూచిపూడి కళాక్షేత్రం - గురువు దేవరకొండ శ్రీనివాసరావు అనే కీర్తనలను భక్తిశ్రద్ధలతో స్వామి వారికి అర్పించారు. ప్రముఖ సంగీత దర్శకుడు హరి సందేశం, డా. రవి శంకర్ పోలిశెట్టి ఉపన్యాసం శ్రోతలను ఆకట్టుకున్నాయి. రమేశ్ ప్రత్యేక నృత్యం "వేడుకొందమా" అందరికీ ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమం ముగింపు సందర్భంగా అన్నమాచార్య భావనావాహిని తరఫున సంస్థ మేనేజింగ్ ట్రస్టీ నందకుమార్ సభలో పాల్గొన్న భక్తులకు ధన్యవాదాలు తెలిపారు. తానా సమన్వయకర్త రవి పోట్లూరి కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చివరగా స్వరసిద్ధి వేంకటేశ్వర స్వామి వారికి మంగళహారతి సమర్పించి, విచ్చేసిన భక్తులందరికీ ప్రసాద వితరణ చేశారు.



# ఘనంగా మంత్రి వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన బొట్ల తిరుపతి, దబ్బెట తిరుపతి ముదిరాజ్**

**కుత్బుల్లాపూర్, నవంబర్ 30 (ప్రభాత సూర్య) :** తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు సోమాజిగూడ లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ జన్మదినం సందర్భంగా సీనియర్ పాత్రికేయుడు బొట్ల తిరుపతి, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి దబ్బెట తిరుపతి లు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మంత్రి వివేక్ వెంకటస్వామి రాజకీయ రంగంలో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని, నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.

## సిపిఐ జనగాం శాఖ కార్యదర్శిగా బైకని రాజు




**సంస్థాన్ నారాయణ పురం, నవంబర్30(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామంలో ఆదివారం సిపిఐ పార్టీ గ్రామ శాఖ ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య మాట్లాడుతూ పార్టీ సహాయ కార్యదర్శిగా కొనసాగుతున్న బైకని రాజును సిపిఐ గ్రామ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ కార్యదర్శిగా ఎన్నికైన బైకని రాజు మాట్లాడుతూ సిపిఐ సహాయ కార్యదర్శిగా పార్టీలో కొనసాగుతు పార్టీకి పిలుపు మేరకు కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ పార్టీనీ బలోపేతానికి కృషి చేయడంతో పార్టీకి నేను చేసిన సేవల్ని గుర్తించి గ్రామ శాఖ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందున పార్టీ జిల్లా నాయకత్వానికి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో పార్టీ పెద్దల సలహా సూచనల మేరకు పార్టీ బలోపేతమే ప్రధాన లక్ష్యంగా ఎంచుకొని పార్టీని ముందుకు నడుపుతాననీ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్,మండల కార్యవర్గ సభ్యులు మంచాల జంగయ్య,మంచాల సైదులు,శాఖ కార్యవర్గ సభ్యులు,పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.


# బిజెపి,బిఆర్ఎస్ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక



సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 30( ప్రభాత సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల మల్లారెడ్డిగూడెం బిజెపి,బిఆర్ఎస్ పార్టీల నుండి నాయకులు,కార్యకర్తలు మండల శాఖ అధ్యక్షులు కారంటోతు శ్రీను నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,మండల నాయకులు,గ్రామ శాఖ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అలరించిన వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు...



**మాదాపూర్ ప్రభాత సూర్య :** మాదాపూర్ లో నీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం కాలిఫోర్నియా నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారులూ శ్రీ వివేక్ రామనాన్ తన ప్రదర్శనలో అలరిప్పు , వర్ణం అంశాలను ప్రదర్శించి మెప్పించారు. అతుల్య ఆర్ట్స్ అకాడమీ గురువు శ్రీమతి లక్ష్మి దుర్గ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన లో పుష్పాంజలి, మూషిక వాహన, అలమేలుమంగా, నటేశ కౌతం, తాండవ నృత్యకరి, మండూక శబ్దం, జనుత శబ్దం, నీలమేఘశరీర, జయ జయ దుర్గ, కల్యాణ రామ, గంధము పూయరుగా, జతిస్వరం, తిల్లాన అంశాలను సోనాలిక, ప్రణవి, తపన, వేద, హరిణి, జాహ్నవి, లహరి, అధ్య, లాస్య, శాన్వి, మోక్ష, ఆరాధ్య, శృతిక, మొదలైనవారు ప్రదర్శించారు. రొయ్యూరు శేష సాయి, బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబెర్, నాట్య గురు శ్రీమతి పద్మకల్యాణ్, డాక్టర్ డికె కె వి శర్మ , ప్రెసిడెంట్ సంస్కారభారతి, శివ సాగర్, శ్రీమతి సౌదామిని లు ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.



# దత్తాచల క్షేత్రాన్ని దర్శించుకున్న బండారు దత్తాత్రేయ..

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 30:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని అతి పురాతనమైన దత్తాచల క్షేత్రాన్ని హర్యాన మాజీ గవర్నర్, మాజీ కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ దర్శించుకున్నారు. ఆయనతోపాటు ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ యాదవ్, రఘువీర్ రాంరెడ్డి దర్శించుకున్నారు. నిజజీవితంలో భక్తి భావం పెంచుకోవాలని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎమ్మెల్సీ అంజిరెడ్డి అన్నారు హత్నూర మండలం మధుర గ్రామ సమీపంలో గల దత్తాచల క్షేత్రంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. తరచూ ఆలయాలను సందర్శించి దైవ నామ స్మరణ చేయడంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు ఆలయ విశిష్టత గురించి పూజారి సభాపతి శర్మ వివరించారు. హత్నూర బిజెపి మండల అధ్యక్షుడు నాగ ప్రభు గౌడ్, తోటరాజు, కొలని రవి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కుట్రలు, కుతంత్రాలు చేస్తోంది

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెసిఆర్**

హైదరాబాద్: చరిత్ర చెరిపేస్తే చెరిగిపోయేది కాదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెసిఆర్ తెలిపారు. తెలంగాణ కోసం చేసే ఉద్యమాన్ని ఉవ్వెత్తున తీసుకెళ్లింది మాజీ సిఎం కెసిఆర్ అని కొనియాడారు. తెలంగాణలో బిఆర్ఎస్ దీక్షా దివాస్ నిర్వహించారు. కెసిఆర్ తెలంగాణ దీక్షకు 16 ఏళ్లు గడిచినందుకు తెలంగాణ భవన్ లో కెటిఆర్ మీడియాతో మాట్లాడారు.. తెలంగాణ కోసం పదవులు సైతం ఆయన వదిలేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కుట్రలు, కుతంత్రాలు చేస్తోందని విమర్శించారు. కౌరవులను కొట్టి మళ్లీ అధికారం లోకి వస్తామని, తెలంగాణ సంకెళ్లు తెంచిన నాయకుడు కెసిఆర్ అని తెలియజేశారు. ఉద్యమకాలంలో సిఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీని బలి దేవత అని తిట్టారని కెటిఆర్ పేర్కొన్నారు. కెసిఆర్ దీక్ష స్ఫూర్తితో పోరాడతామని, తెలంగాణకు మొదట్నుంచి కాంగ్రెస్ విలన్ అని మండిపడ్డారు.



# పైప్ లైన్ రిపేర్ చేయించిన కౌన్సిలర్ పంగారెక్క స్వామి

**భువనగిరి, నవంబర్ 30( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో 8వ వార్డు రామ్ నగర్ సీతానగర్ జంఖన్న గూడెం ఖాజామహల్ పైప్లైన్ పగిలి రిపేర్ చేయించకపోతే మాజీ కౌన్సిలర్ పంగ రెక్క స్వామి వెంటనే రిపేర్ చేయించి ప్రజలకు వాటర్ అందించారు. గత రెండు మూడు రోజుల నుంచి ఇలాంటి ఇబ్బంది పడుతుంటే ప్రజలు మాజీ కౌన్సిలర్ దృష్టికి తెలియజేయడమే వెంటనే రిపేరు చేయించి ప్రజలకు మంచినీటి సహకారం కల్పించారు. వార్డు ప్రజలు మాజీ కౌన్సిలర్ పంగ రెక్క స్వామి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మాజీ కౌన్సిలర్ పంగ రెక్క స్వామి కి ఈ కార్యక్రమంలో ఇట్టబోయిన సబిత గోపాల్, మున్సిపల్ సిబ్బంది, వాటర్ సప్లై, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.....

# విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలు పెంచుకోవాలి

**మాజానికి మేలు చేసే సైన్స్ ప్రాజెక్టులను రూపొందించాలి**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్: ఘనంగా ప్రారంభమైన జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన 2025- 26 విద్యార్థులు ప్రకృతితో మమేకమవుతూ సమాజానికి మేలు చేసే ఆవిష్కరణలు, ప్రాజెక్టులు రూపొందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఈ టెక్నో పాఠశాలలో 2025-26 సంవత్సర జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శిన, ఇన్స్పైర్ అవార్డ్స్ మనాక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. గత 10 ఏళ్లుగా క్రమం తప్పకుండా మన జిల్లా నుండి సైన్స్ ఎగ్జిబిట్ లు రాష్ట్ర స్థాయిలో ఎంపిక కావడం, అక్కడి నుండి జాతీయస్థాయికి ఎంపిక కావడం మనందరికీ గర్వకారణం అని అన్నారు. ఏ జిల్లాలో లేని విధంగా కరీంనగర్ లో సైన్స్ మ్యూజియం ఉందని, ప్రభుత్వ, ప్రైవేట్ పిల్లలు ఎవరైనా మ్యూజియం సందర్శించవచ్చని పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ లో భాగంగా విద్యార్థులు బాలశాస్త్రవేత్తలుగా ఎదగడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని కాబట్టి విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని తెలియజేశారు. మన దేశం కోసం, మన ప్రజల కోసం ఏం మంచి చేయగలుగుతామో ఆ దిశగా ఆలోచించడమే ఆత్మనిర్భర్ భారత్, వికసిత భారత్ లక్ష్యమన్నారు. విద్యార్థులే దేశ భవిష్యత్తు కావున ఇప్పటి విద్యార్థుల ఆలోచనలు, ఆవిష్కరణలు, విలువలే భావి తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని స్పష్టం చేశారు. వ్యవసాయాభివృద్ధి, ప్లాస్టిక్ నివారణ, పునరుత్పాదక శక్తి, శాస్త్ర సాంకేతికత, నీటి సంరక్షణ, ఆరోగ్యం - పరిశుభ్రత, గణిత నమూనాలు మొదలైన అంశాలలో ఈ విజ్ఞాన మేళ నిర్వహిస్తున్నామన్నారు. మన వనరులను కాపాడుకోవడం, నీరు, ఆహారం, విద్యుత్ శక్తి మొదలైన వాటిని వృధా చేయకపోవడం మన నిత్యజీవితంలో భాగం కావాలన్నారు. విద్యార్థుల విజ్ఞాన శాస్త్ర ఆలోచనలు ప్రపంచ స్థాయిలోనే ఉండాలని ఏమీ లేదని, మన చుట్టూ ఉన్న స్థానిక సమస్యల గురించి ఆలోచించడం, వాటిని గుర్తించడం, వాటి పరిష్కారం దిశగా ఆవిష్కరణలు చేయడం విద్యార్థుల ప్రధాన లక్ష్యంగా ఉండాలన్నారు. సమస్య పెద్దది కాకముందే గుర్తించి, దాన్ని తొలి దశలోనే పరిష్కరించడం వల్ల దానివల్ల ఏర్పడే దుష్పరిణామాలని తొలగించుకోగలుగుతామని స్పష్టం చేశారు. ప్రకృతిని తల్లిలాగా చూసుకుంటే, ప్రకృతి కూడా మంచి ఫలితాలను ఇస్తుందన్నారు. ప్రకృతితో మానవ జీవితం అనుసంధానించబడినప్పుడే నూతన ఆవిష్కరణలకు శాస్త్ర సాంకేతిక రంగ అభివృద్ధికి సార్థకత ఉంటుందని ప్రకృతికి అనుగుణంగా జీవన విధానం ఏర్పరచుకొని భవిష్యత్ తరాలకు నూతన ఆవిష్కరణలను అందించాలని సూచించారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరామ్ మొండయ్య మాట్లాడుతూ. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలన్నింటి నుంచి ఈ ప్రదర్శనలో భాగస్వామ్యం ఉండడం సంతోషదాయకమని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతి అంశాన్ని శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించాలని, ఆలోచనల్,లో ప్రవర్తనలో వైజ్ఞానికత ఉండాలన్నారు. ఉపాధ్యాయులు కూడా పాఠశాలల్లోని విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలలను వినియోగిస్తూ విద్యార్థుల్లో శాస్త్రపరమైన ఆలోచనలు పెంపొందించడానికి కృషి చేయాలని సూచించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ. భారత ప్రభుత్వం విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి, వారిని బాల శాస్త్రవేత్తలుగా రూపొందించడానికి ఇన్స్పైర్ పురస్కారాల పేరుతో అధిక నిధులు వెచ్చిస్తున్నదని, దానిని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. సమాజం మొత్తం ఇంజనీరింగ్ వైపు, వైద్యరంగం వైపు మాత్రమే కాకుండా విజ్ఞాన శాస్త్రం వైపు కూడా దృష్టి సారించాలని, తద్వారా శాస్త్రవేత్తలుగా ఎదిగి భారతదేశ శాస్త్ర సాంకేతికతను మరింత ఉన్నత దిశకు తీసుకువెళ్లే ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు. జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాస్థాయిలో బాల వైజ్ఞానిక ప్రదర్శన కొరకు మొత్తం 807 సైన్స్ ఎగ్జిబిట్ లు, 126 ఇన్స్పైర్ మనక్ ఎగ్జిబిట్లు వచ్చాయని తెలిపారు. ఈ ప్రదర్శనలో ఏడు అంశాల్ని ప్రదర్శనకు పెట్టామని, ప్రతి అంశం నుంచి ఉత్తమంగా వచ్చిన ఒక ప్రదర్శనను రాష్ట్ర స్థాయికి పంపిస్తామని పేర్కొన్నారు.



## ప్రగ్యా జైశ్వాల్ ఏ క్రికెటర్‌తో డేట్‌కు వెళ్లాలనుకుంటుందో తెలుసా..?

కంచె సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న ప్రగ్యాజైశ్వాల్ ఆ తర్వాత అఖండ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టందుకుంది. ఈ జబల్ పూర్ భామ తాను సింగిల్‌గా ఉన్నానని, తనకు ఇష్టమైన వ్యక్తితో మింగిల్ అయ్యేందుకు రెడీగా ఉన్నానని చెప్పి అందరికీ షాకిచ్చింది.ఓ ఇంటర్వ్యూలో మీరు ఒకవేళ డేట్‌కు వెళ్లాలనుకుంటే ఏ క్రికెటర్‌ను సెలెక్ట్ చేసుకుంటారని ప్రశ్నించాడు యాంకర్. శుభ్‌మన్ గిల్ పేరు చెప్పడంతోనే.. పెద్దగా నవ్విన ప్రగ్యాజైశ్వాల్.. ఎందుకు కాదు..? విధి తలిస్తే ఏదైనా జరుగొచ్చు. నేను విధిని నమ్ముతానంటూ చెప్పుకొచ్చింది. ఈ కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుంది. ప్రగ్యా జైశ్వాల్ ప్రస్తుతం బాలకృష్ణ టైటిల్ రోల్ పోషిస్తున్న డాకు మహారాజ్‌లో నటిస్తుండగా.. షూటింగ్ పూర్తయింది.ఇక అఖండ 2లో మరోసారి బాలకృష్ణకు జోడీగా కనిపించబోతుంది.



## నెత్తుటి చేతులతో ఆట

మలయాళ అగ్ర కథానాయకుడు దుల్కర్ సల్మాన్ నటిస్తూ.. జోమ్ వర్గీస్‌తో కలిసి నిర్మిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ నహాస్ హిదాయత్ దర్శకుడు. రీసెంట్‌గా ఈ సినిమా ఫస్ట్‌లుక్‌ని మేకర్స్ విడుదల చేశారు. నైట్ క్లబ్, క్యాసినో నేపథ్యంలో సూట్ ధరించి, టక్స్టైల్‌గా కూర్చున్న దుల్కర్ సల్మాన్‌ని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. రక్తంతో తడిసిన చేతితో గన్ పట్టుకొని ఇంటెన్స్ లుక్‌లో ఇందులో దుల్కర్ కనిపిస్తున్నారు. మిస్కిన్, ఆంటోని వర్గీస్ సంయుక్త విశ్వనాథన్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ పానిండియా చిత్రానికి సంగీతం: జేక్స్ జిజోయ్. సమర్పణ: వేఫేరర్ ఫిల్మ్స్.

## బంధుమిత్రుల అభినందనలతో..



దర్శకుడిగా మారిన రచయిత కావడంతో త్రివిక్రమ్ సినిమాల్లో అక్షరాలు లక్షణంగా వినిపిస్తుంటాయి. పానిండియా యుగంలో కూడా తెలుగుదనం గుభాళించేలా సినిమాలకు పేర్లు పెట్టడం త్రివిక్రమ్ శైలి. ప్రస్తుతం ఆయన వెంకటేశ్‌తో సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు 'బంధుమిత్రుల అభినందనలతో..' అనే ఓ అందమైన అచ్చతెలుగు పేరును ఖరారు చేశారట త్రివిక్రమ్. ప్రస్తుతం సినిమా వర్గాల్లో ఈ పేరు బాగా వినిపిస్తున్నది. పెళ్లి పత్రికలపై తరచూ కనిపించే ఈ అక్షరాలు.. ఈ సినిమా ఎలాంటి జానర్‌లో రూపొందుతున్నదో చెప్పకనే చెబుతున్నాయి. రక్తపాతాలు లేని, బాంబులు, తుపాకుల శబ్దాలు వినిపించని క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ఉంటుందని, ఈ సినిమాతో వెంకటేశ్, త్రివిక్రమ్ చేసే మ్యాజిక్ మళ్లీ కొన్నేళ్లపాటు గుర్తుండిపోతుందని చిత్రవర్గాలు చెబుతున్నాయి.

## చిన్ని చిన్ని గుండెలోన..

యువహీరో కిరణ్ అబ్బవరం నిర్మాణ భాగస్వామ్యంలో రూపొందుతున్న చిత్రం 'తిమ్మరాజుపల్లి టీవీ'. సాయితేజ్, వేద జలంధర్ జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి వి.మునిరాజు దర్శకుడు. ఈ చిత్రం త్వరలో థియేట్రికల్ రిలీజ్ కానుంది. గ్రామీణ నేపథ్యంలో సాగే పీరియాడిక్ డ్రామా ఇది. శనివారం ఈ చిత్రంలోని 'చిన్ని చిన్ని గుండెలోన' అనే పాటను విడుదల చేశారు. ఆహ్లాదకరమైన పల్లె వాతావరణంలో మెలోడీ ప్రధానంగా సాగిందీ గీతం. వంశీకాంత్ రేఖన స్వరపరచిన ఈ పాటకు సనారే సాహిత్యాన్నందించారు. హరిణి ఇవటూరి, పవన్‌కల్యాణ్ ఆలపించారు. ప్రేమలోని మధురభావాలకు అద్దంపడుతూ ఈ పాట ఆకట్టుకునేలా ఉంది. ప్రదీప్ కొట్టె, స్వాతి కరిమిరెడ్డి, అమ్మ రమేష్, సత్యనారాయణ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: వంశీకాంత్ రేఖన, నిర్మాత: కిరణ్ అబ్బవరం, రచన, ఎడిటింగ్, దర్శకత్వం: వి.మునిరాజు.





## నేనేం ఐటమ్ గర్ల్‌ని కాదు

రజనీకాంత్ 'జైలర్'లో 'వా.. కావాలయ్యా.. దా.. దా..' అంటూ ఐటమ్ నంబర్లో చెలరేగిపోయింది తమన్నా. ఆ సినిమాలో ఆమె చేసింది చిన్న పాత్రే అయినా.. ఆ పాట, అందులో తమన్నా నాట్యాభినయం కొన్ని నెలలపాటు సోషల్ మీడియాను కుదిపేశాయనే చెప్పాలి. రీసెంట్‌గా 'స్త్రీ 2'లో కూడా ఓ చిన్న పాత్ర చేశారు తమన్నా. అందులో కూడా 'ఆజ్ కీ రాత్..' పాటలో సందడి చేశారు. ఆ సినిమా ఏకంగా 900కోట్ల క్లబ్‌లో చేరింది. దాంతో 'తమన్నా ఐటమ్ సాంగ్ చేస్తే సినిమా హిట్' అనే సెంటిమెంట్ మొదలైంది. మామూలుగానే సినిమావాళ్లకు సెంటిమెంట్లు ఎక్కువ. అందుకే.. దర్శక, నిర్మాతలంతా ఐటమ్ సాంగ్స్ చేయమంటూ తమన్నా ఇంటిముందు క్యూ కడుతున్నారట. దాంతో తమన్నా అసహనం వ్యక్తం చేశారు. రీసెంట్‌గా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ 'నేను చేసిన పాటలు ఆ సినిమాల సక్సెస్‌లకు హెల్ప్ అవ్వడం ఆనందంగానే ఉంది. అందుకని, వరుసగా ఐటమ్ నంబర్లే చేయమంటే ఎలా? 'జైలర్' రజనీసార్ సినిమా అవ్వడంతో ఇష్టంతో చేశా. 'స్త్రీ2' డైరెక్టర్ అమర్ కౌశిక్ నాకు మంచి ఫ్రెండ్. తను అడగ్గానే కాదనలేక చేశా. అంతేతప్ప అదేపనిగా ఈ తరహా పాటలు చేయడానికి నేనేం ఐటమ్ గర్ల్‌ని కాదు..' అంటూ అసహనం వ్యక్తం చేసింది తమన్నా భాటియా.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.